సంక్రాంతికి కొత్త దుస్తులు కొనలేదని..

- ఇద్దరు పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య
- నాగర్‌కర్నూల్ జిల్లా చెంచుపెంటలో విషాదం

అచ్చంపేట, జనవరి 12 : సంక్రాంతి పండుగకు కొత్త దుస్తులు ఇప్పించాలని గొడవపడగా భర్త కాదన్నందుకు మనస్తాపంతో తన ఇద్దరు పిల్లలను చంపి, తానూ ఆత్మహత్య చేసుకున్న ఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆలస్యంగా వెలుగుచూసింది. లింగాల మండలం రాంపూర్ చెంచుపెంటకు చెందిన చిన్న బయన్న పెద్దవాగు బేస్ క్యాంపు వాచర్‌గా పనిచేస్తున్నాడు. ఆయనకు ఇద్దరు భార్యలు. చిన్న భార్య నాగమ్మ(26)కు బయమ్మ(3), యాదమ్మ(1) ఇద్దరు సంతానం. సంక్రాంతి పండుగకు కొత్త దుస్తులు ఇప్పించాలని గురువారం ఉదయం భర్తను కోరింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా దుస్తులు కొనలేనని చెప్పాడు. దీంతో ఆమె మొండికేయడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఆ తర్వాత ఎలాగైన దుస్తులు కొనాలని బయన్న మన్ననూరుకు బయలుదేరాడు. మనస్తాపం చెందిన నాగమ్మ ఇంట్లోనే ఇద్దరు బిడ్డల గొంతు నులిమి చంపేసింది. ఆమె కూడా ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నది.

కొడుక్కి తల్లి కాలేయ దానం

- 8 ఏండ్ల బాబుకు లివర్‌మార్పిడి
- 14గంటలపాటు ఆపరేషన్

కోనరావుపేట, జనవరి 12: కన్నకొడుక్కి కాలేయం అందించి తల్లి ప్రాణభిక్ష పెట్టగా, 14 గంటలపాటు సుదీర్ఘ ఆపరేషన్ చేసి బాలుడికి మరో జీవితాన్ని ప్రసాదించారు వైద్యులు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వెంకట్రావుపేటకు చెందిన ఉలిసె పల్లవి, చందు దంపతులు. వీరికి కూతురు, కుమారుడు ఉన్నారు. కుమారుడు నిహాల్‌కు ఎనిమిదేండ్లు. ఇతడు నెల రోజులుగా కాలేయ సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని రెయిన్‌బో దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. లివర్ మార్పిడి చికిత్స కోసం సుమారు రూ.56 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలుపగా, తల్లిదండ్రులు దాతల సాయం కోసం ఎదురుచూస్తూ సామాజిక మాధ్యమాల్లో బాలుడిని ఆదుకోవాలని వేడుకొన్నారు. దీంతో పలువురు దాతలు, గ్రామస్థులు తమకు తోచిన విధంగా సాయం చేశారు. అయితే లివర్ ఇవ్వడానికి తల్లి ముందుకు వచ్చింది. శుక్రవారం వైద్యులు తల్లి నుంచి కొంత లివర్ తీసి విజయవంతంగా బాబుకు అమర్చారు.

రూ.200 కోసం గొంతు కోశాడు

- అప్పు ఇవ్వని పారుగింటి వ్యక్తిపై బ్లేడ్‌తో దాడి

కోరుట్ల, జనవరి 12: రూ.200 అప్పు ఇవ్వని పాపానికి ఓ వ్యక్తి గొంతుకోసిన ఘటన జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో శుక్రవారం రాత్రి జరిగింది. వివరాల్లోకెళ్తే.. గంగంపేట కాలనీకి చెందిన గౌస్, షారూఖ్ ఇద్దరు ఇరుగుపొరుగు ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. కూలీ పనిచేసుకుంటూ జీవిస్తారు. అయితే శుక్రవారం షారూఖ్ మద్యం సేవించేందుకు రూ.200 కావాలని గౌస్‌ను అడిగాడు. డబ్బులు లేవని చెప్పడంతో షారూఖ్ ఆగ్రహంతో బ్లేడ్‌తో గౌస్ గౌస్ గొంతు కోశాడు. క్షతగాత్రుడిని స్థానిక ఏరియా దవాఖానకు తరలించారు.

మున్సిపాల్టీల్లో అవిశ్వాస తీర్మానాలపై ఉత్తర్వులకు నిరాకరణ

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ): యాదాద్రి, భువనగిరి, కాగజ్‌నగర్ మున్సిపల్ చైర్మన్లపై అవిశ్వాస తీర్మానాలను నిలిపివేసేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ నెల 5న అవిశ్వాస తీర్మాన నోటీసు జారీచేయడాన్ని సవాల్ చేస్తూ యాదాద్రి భువనగిరి చైర్మన్ ఏ ఆంజనేయులు, వైస్‌చైర్మన్ సీహెచ్ కిష్టయ్య, గత నెల 31న ఇచ్చిన నోటీసును కాగజ్‌నగర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మహమ్మద్ సద్దాం హుస్సేన్ వేర్వేరుగా హైకోర్టులో సవాల్ చేశారు. మున్సిపల్ చట్టంలోని మార్గదర్శకాలకు విరుద్ధంగా నోటీసులు ఉన్నాయని వారి వాదన. ఈ వ్యాజ్యాలపై జస్టిస్ టీ వినోద్‌కుమార్ శుక్రవారం విచారణ చేపట్టారు. అవిశ్వాస తీర్మానాలపై నిర్ణయం తీసుకునేముందు ప్రతివాదుల వాదనలు వినాల్సివుందన్నారు. పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్డీవోలకు నోటీసులు జారీ చేశారు. అదేమాదిరిగా తనపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టి చైర్మన్‌గా అబ్బగోని రమేశ్‌ను నియమించడాన్ని వ్యతిరేకిస్తూ నల్లగొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మందాడి సైదిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌లో ప్రతివాదులైన ఆ జిల్లా కలెక్టర్, ఆర్డీవో, రమేశ్ లతోపాటు రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేశారు. విచారణను వాయిదా వేశారు.

అడ్వాన్స్ ఆపి.. వేతనాలు వేసి

- సమగ్ర శిక్ష, కేజీబీవీ సిబ్బంది ఖాతాల్లో నవంబర్ జీతాలు
- యూనిఫారాల అడ్వాన్స్‌లు ఆపి వేతనాలిచ్చిన విద్యాశాఖ
- త్వరలోనే డిసెంబర్ వేతనాలివ్వాలి : ఉపాధ్యాయ సంఘాలు

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ) : వేతనాల కోసం కండ్లుకాసేలా వేచిచేస్తున్న సమగ్రశిక్ష, కేజీబీవీ సిబ్బందికి ఒక నెల వేతనాలందాయి. నవంబర్ మాసం వేతనాలను పాఠశాల విద్యాశాఖ శుక్రవారం విడుదల చేసింది. సంక్రాంతి పండుగకు ముందు ఒక నెల వేతనాలు అందడంతో సిబ్బంది, టీచర్లకు ఉపశమనం కలిగింది. రాష్ట్రంలోని కేజీబీవీలు, సమగ్రశిక్ష ప్రాజెక్ట్‌లో 22 వేల మందికి పైగా సిబ్బంది, టీచర్లు పనిచేస్తున్నారు. చిరుద్యోగులైన వీరికి గత నవంబర్, డిసెంబర్ మాసాల నుంచి వేతనాలందలేదు. ఇదే విషయంపై 'నమస్తే తెలంగాణ'లో వార్త ప్రచురితమైంది. ఈ నేపథ్యంలోనే చొరవ తీసుకున్న అధికారులు నవంబర్ వేతనాలను చెల్లించేందుకు అందుబాటులో ఉన్న మార్గాలను అన్వేషించారు. ఈ క్రమంలోనే యూనిఫారాల అడ్వాన్స్‌గా చెల్లించే మొత్తం రూ. 40 కోట్లను ఇటీవలే ఆర్థికశాఖ మంజూరుచేసింది. ఆయా అడ్వాన్స్‌ను ఆపిన అధికారులు రూ. 35 కోట్లను నవంబర్ మాసం వేతనాల కిందికి మళ్లించారు. శుక్రవారం డీఈవోల ఖాతాల్లో ఆయా నిధులను మంజూరుచేశారు. దీంతో ఎస్ఎస్ఏ, సమగ్రశిక్ష ఉద్యోగులకు వేతనాలు చేతికందాయి. ఇక డిసెంబర్ మాసం వేతనాలను వీలైనంత త్వరగా మంజూరుచేయాలని ఉపాధ్యాయ సంఘాల నేతలు ప్రభుత్వాన్ని కోరారు.

ఇంటర్ విద్యలో 'అకడమిక్ గైడెన్స్ సెల్'

- కొత్తగా ఏర్పాటు చేయనున్న అధికారులు
- ఎస్సీఈఆర్టీ తరహాలో విద్యాసంబంధ అంశాలపై దృష్టి

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ) : ఇంటర్ విద్యలో అకడమిక్ అంశాలపై దృష్టిపెట్టేందుకు ప్రత్యేకంగా ఓ విభాగాన్ని ఏర్పాటు చేయనున్నారు. 'అకడమిక్ గైడెన్స్ సెల్' పేరిట నెలకొల్పనున్నారు. ప్రస్తుతం ఫైల్ ఉన్నతాధికారుల పరిశీలనలో ఉన్నది. పాఠశాల విద్యలో అకడమిక్ అంశాలపై దృష్టిపెట్టేందుకు ఎస్సీఈఆర్టీ, డిగ్రీ కాలేజీల వ్యవహారాలు చూసే కాలేజీయేట్ కమిషనరేట్‌లో అకడమిక్ గైడెన్స్‌సెల్స్ ఉన్నాయి. అయితే ఇంటర్ విద్యలో ఇలాంటి విభాగం లేదు. సర్కారు జూనియర్ కాలేజీల పర్యవేక్షణకు ఇంటర్ విద్య కమిషనరేట్, ప్రైవేట్ కాలేజీలు, పరీక్షల నిర్వహణకు ఇంటర్‌బోర్డులు వేర్వేరుగా ఉన్నాయి. దీంతో అకడమిక్ అంశాలపై దృష్టిపెట్టేందుకు ఈ విభాగాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే కొత్తగా ఇంటర్ విద్యలోనూ అకడమిక్ గైడెన్స్ సెల్‌ను ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఆయా ఫైల్‌ను ఇంటర్ విద్య డైరెక్టర్ శృతి ఓజాకు పంపించారు. ప్రిన్సిపాల్ లేదా లెక్చరర్లు, సబ్జెక్టు నిపుణులను ఈ సెల్‌కు ఇన్‌చార్జిగా నియమించే అవకాశాలున్నాయి. ఎస్సీఈఆర్టీ తరహాలో విద్యాసంబంధ అంశాలపై దృష్టిపెడతారు.

అకడమిక్ గైడెన్స్ సెల్ విధులు

- ఇంటర్ అకడమిక్ క్యాలెండర్ రూపకల్పన. పరీక్షల షెడ్యూల్స్ రూపొందించడం
- సిలబస్, కరికులం రూపకల్పన, మార్పులు చేర్పులు చేపట్టడం
- కొత్త కోర్సులు, సబ్జెక్టులను రూపొందించడం
- సర్కారు జూనియర్ కాలేజీలకు మార్గదర్శకత్వం అందించడం
- కాలేజీల్లో జేఈఈ, నీట్ వంటి ప్రవేశ పరీక్షలకు శిక్షణకు ఏర్పాట్లు

టీఎస్‌పీఎస్సీ చెర్మన్, సభ్యుల నియామకానికి నోటిఫికేషన్

మొదటిపేజీ తరువాయి...

దరఖాస్తు నమూనా పత్రాలను డౌన్‌లోడ్‌చేసుకోవచ్చని సూచించింది. కమిషన్ చైర్మన్ సభ్యుల పదవులకు కావాల్సిన అర్హతలు, ఇతర వివరాలను ఈ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని పేర్కొన్నది. దరఖాస్తులను secy-ser-gad@telangana.gov.in సమర్పించాలని వెల్లడించింది. పభుత్వం నియమించిన సెర్చ్ కమ్ స్క్రీనింగ్ కమిటీ ద్వారా ఎంపిక ప్రక్రియను చేపడతామని తెలిపింది. ఆర్టికల్ 316 ప్రకారం చైర్మన్, సభ్యులను గవర్నర్ నియమిస్తారు. చైర్మన్ లేదా సభ్యుడు ఆరేండ్లు లేదా 62 ఏండ్ల వయస్సు ఈ రెండింటిలో ఏది ముందు పూర్తయితే అంత వరకు పదవిలో కొనసాగుతారు.

19న సీటెట్ అడ్మిట్‌కార్డులు

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ): సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటెట్) అడ్మిట్ కార్డులను ఈ నెల 19న విడుదల చేయనున్నట్టు సీటెట్ డైరెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు. 21న దేశవ్యాప్తంగా సీటెట్ పరీక్ష నిర్వహించనున్నారు. అభ్యర్థులు ctet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలి.

భారీ వేతన ప్యాకేజీలు చెప్పం

- ఆల్ ఐఐటీస్ ప్లేస్‌మెంట్స్ కమిటీ నిర్ణయం
- త్వరలో మార్గదర్శకాలు వెల్లడించే అవకాశం

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ) : ప్లేస్‌మెంట్ సీజన్‌లో విద్యార్థులపై సహజంగా ఉండే ఒత్తిడి దృష్ట్యా భారీ వార్షిక వేతన ప్యాకేజీలను ఇకనుంచి బహిర్గతం చేయరాదని ఐఐటీలు నిర్ణయించాయి. ఈ మేరకు ఆల్ ఐఐటీస్ ప్లేస్‌మెంట్స్ కమిటీ (ఏఐపీసీ) సమావేశంలో ఐఐటీల మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. దేశంలో 23 ఐఐటీల్లోని కెరీర్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ఆఫీసర్లు సమావేశంలో పాల్గొన్నారు. ఐఐటీల్లో విద్యార్థులు పొందిన భారీ వేతన ప్యాకేజీలను వెల్లడించడం.. గొప్పగా ప్రచారం చేయడంపై ఇటీవలికాలంలో విమర్శలొస్తున్నాయి. ఇది సగటు విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తుందని వాదనలున్నాయి. కొంతమందికే భారీ వేతన ప్యాకేజీలు దక్కుతుండగా, సగటు వేతన ప్యాకేజీలు తక్కువగా ఉంటున్నాయి. దీంతో తక్కువ ప్రతిభ విద్యార్థులు, సాధారణ విద్యార్థులు కుంగుబాటుకు గురవుతున్నారు. విద్యార్థుల్లో నిరాశ, నిస్పృహలను పెంచుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఏఐపీసీ ఫిబ్రవరిలో మరోసారి సమావేశమై, తుది మార్గదర్శకాలను విడుదలచేసే అవకాశాలున్నాయి.

ఎన్ఈపీని రద్దు చేయాలి

- జంతర్ మంతర్ వద్ద నిరసనలో ఏఐఎస్ఎఫ్ డిమాండ్

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ) : నూతన జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ)ను రద్దు చేయాలని కేంద్రాన్ని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. దీనివల్ల పేద వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్, పలు విద్యార్థి సంఘాలు శుక్రవారం ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన 'చలో పార్లమెంట్' కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. పదేండ్లుగా బీజేపీ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. విద్యా కాషాయీకరణకు, విద్యా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

టీఎస్‌పీఎస్సీ సభ్యురాలి రాజీనామా

- గవర్నర్‌కు లేఖ పంపిన సుమిత్ర ఆనంద్ తనోబా

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) సభ్యురాలు సుమిత్ర ఆనంద్ తనోబా తన పదవికి రాజీనామా చేశారు. ప్రభుత్వం మారడం..ఇటీవల జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో కలతచెందిన ఆమె శుక్రవారం గవర్నర్ తమిళిసై సౌందర రాజన్‌కు తన రాజీనామా లేఖను పంపించారు. ఇప్పటికే టీఎస్‌పీఎస్సీ చైర్మన్ డాక్టర్ బీ జనార్దన్‌రెడ్డి, సభ్యులు బండి లింగారెడ్డి, ఆర్ సత్యనారాయణ, కారం రవీందర్‌రెడ్డిలు రాజీనామాలు సమర్పించగా, ఇటీవలే వీరి రాజీనామాలను ఇటీవలే గవర్నర్ ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సుమిత్ర ఆనంద్ తనోబా శుక్రవారం టీఎస్‌పీఎస్సీ కార్యాలయానికి చేరుకొని, తన సిబ్బంది ద్వారా గవర్నర్‌కు రాజీనామా లేఖను పంపించారు. ప్రస్తుతం కోట్ల అరుణ కుమారి ఒక్కరే కమిషన్ సభ్యురాలిగా కొనసాగుతున్నారు. సుమిత్ర వృత్తిరీత్యా ప్రభు త్వ టీచర్. అయినా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఉద్యమించారు. తెలంగాణ యాస పరిరక్షణకు తెలంగాణ భాషా వేదికను ఏర్పాటు చేశారు. అక్షరాస్యత, సారా నిషేధం, మద్యపాన వ్యతిరేకోద్యమం, బాల్య వివాహాలను అరికట్టేందుకు అనేక ఉద్యమాలకు నేతృత్వం వహించారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. ఆమె పూర్తి పదవీకాలం ఆరేండ్లు కాగా, రెండున్నరేండ్లకే సుమిత్ర కమిషన్ సభ్యురాలి రాజీనామా చేశారు. తనను గుర్తించి ఈ అవకాశం కల్పించిన మాజీ సీఎం కేసీఆర్‌కు సుమిత్ర కృతజ్ఞతలు తెలిపారు.

ప్రాంతీయ భాషల్లోనూ డిగ్రీ చదవొచ్చు

- 12 భాషల్లో యూజీ పాఠ్యపుస్తకాలు
- రచయితలను ఆహ్వానించిన యూజీసీ

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ): అండర్ గ్రాడ్యుయేషన్ (డిగ్రీ) స్థాయిలో ఆర్ట్స్, సైన్స్, సోషల్ సైన్సెస్ కోర్సులను ఇకపై ఇంగ్లిష్ మీడియంతో పాటు ప్రాంతీయ భాషల్లోనూ చదువుకోవచ్చు. ఈ అవకాశం త్వరలో అందుబాటులోకి రానున్నది. దీనిలో భాగంగా ఆయా కోర్సుల పాఠ్యపుస్తకాలను ప్రాంతీయ భాషల్లో అందుబాటులోకి తెచ్చేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ప్రయత్నాలను ప్రారంభించింది. 12 ప్రాంతీయ భాషల్లో ఒరిజినల్ పాఠ్యపుస్తాకాలను రాసేందుకు రచయితలు/విమర్శకులు, ఉన్నత విద్యా సంస్థల ఫ్యాకల్టీ సభ్యులను ఆహ్వానించింది. ఆసక్తి ఉన్న రచయితలు ఈ నెల 30లోపు తమ సమ్మతిని తెలియజేయాలని, https://forms.gle /cABbivfPB6hvfFhB9 గూగుల్ ఫాంలో పేర్లను నమోదు చేసుకోవాలని యూజీసీ చైర్మన్ మామిడాల జగదీశ్ కుమార్ సూచించారు. విద్యార్థులు భారతీయ భాషల్లో నేర్చుకునే అవకాశాలను విస్తృతం చేయాలన్న ఎన్ఈపీ– 2020 లక్ష్యానికి అనుగుణంగా డిగ్రీ పాఠ్యపుస్తకాలను ప్రాంతీయ భాషల్లో రూపొందిస్తున్నామని తెలిపారు.

ఫిబ్రవరి 11, 12 న టీపీటీఎఫ్ మహాసభలు

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) రాష్ట్ర ద్వితీయ విద్యా, వైజ్ఞానిక మహాసభలను ఫిబ్రవరి 11, 12న ఖమ్మంలో నిర్వహించనున్నట్టు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వై అశోక్‌కుమార్, ప్రధానకార్యదర్శి నాగిరెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వారు మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నేతలు ఎం రవీందర్, తిరుపతి, డీ శ్రీనివాస్, పీ నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ పరీక్ష పట్టణాల వెల్లడి

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ) : జేఈఈ మెయిన్ –1 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తాము పరీక్ష రాసే పట్టణాల వివరాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) వెల్లడించింది. ముందస్తు సమాచారం నిమిత్తం అభ్యర్థులను అప్రమత్తం చేసేందుకు ఈ వివరాలు అని తెలిపింది. ఈ నెల 27, 29, 30, 31, ఫిబ్రవరి 1 తేదీల్లో ఈ పరీక్షలను జాతీయంగా నిర్వహించనున్నారు. జేఈఈ మెయిన్‌కు ఈ ఏడాది 12 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకొన్నారు.

పరిశ్రమలశాఖ డైరెక్టర్‌గా మల్సూర్

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ఖనిజాభివృద్ధి (మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మల్సూర్‌ను పరిశ్రమల శాఖ డైరెక్టర్‌గా ప్రభుత్వం శుక్రవారం బదిలీ చేసింది. ఆ స్థానంలో పూర్తి అదనపు బాధ్యతలను పరిశ్రమల శాఖ (మైన్స్ అండ్ జియాలసీ విభాగం) ముఖ్య కార్యదర్శి మహేశ్ దత్ ఎక్కాకు అప్పగించింది. ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా ఉన్న మల్సూర్ ముందు సాగునీటిపారుదల శాఖలోనూ కీలక బాధ్యతలు నిర్వర్తించారు.

నేషనల్ స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువు పెంపు

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ) : విద్యార్థులకందించే నేషనల్ స్కాలర్‌షిప్స్ గడువును ఫిబ్రవరి 15 వరకు పొడిగించినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా తెలిపారు. ఔత్సాహికులు http://cholarsh ips. gov.in,tsbie.cgg.gov.in వెబ్‌సైట్ల ద్వారా రెన్యువల్ సహా, కొత్తగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

'మాడల్' టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాలివ్వండి : టీఎంఎస్‌టీఏ

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ) : మాడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని తెలంగాణ మాడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (టీఎంఎస్‌టీఏ) ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు శుక్రవారం సచివాలయంలో అసోసియేషన్ నేతలు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేశారు. టీచర్లకు హెల్త్‌కార్డులు జారీ చేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరగా.. సానుకూలంగా స్పందించినట్లు టీఎంఎస్‌టీఏ రాష్ట్ర అధ్యక్షుడు యాకమల్లు, ప్రధానకార్యదర్శి కొంతం నగేశ్ తెలిపారు.

సీపీఎస్‌పై ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి : సీపీఎస్‌టీఈఏ

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేయాలని సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం (సీపీఎస్‌టీఈఏ) తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సీపీఎస్‌టీఈఏ నేతలు శుక్రవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేశారు. పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని కోరారు. డిప్యూటీ సీఎంను కలిసిన వారిలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాముక కమలాకర్, ప్రధానకార్యదర్శి చీటి భూపతిరావు, టీవీ ప్రసాద్, రఘునందన్ తదితరులున్నారు.

జెన్‌కో డైరెక్టర్ రాజీనామా

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ) : టీఎస్ జెన్‌కో డైరెక్టర్ (హెచ్ఆర్) అశోక్‌కుమార్ శుక్రవారం తన పదవికి రాజీనామా చేశారు. విద్యుత్తు సంస్థ ల ఉన్నతాధికారుల వ్యవహారం, వాడుతున్న భాష తట్టుకోలేక ఆయన రాజీనామా చేసినట్టుగా ఉద్యోగుల్లో ప్రచారం జరుగుతున్నది.

నర్సింగ్ కాలేజీల రెన్యువల్‌కు దరఖాస్తులు

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ): దేశవ్యాప్తంగా నర్సింగ్ కాలేజీల రెన్యువల్‌కు దరఖాస్తు చేసుకోవాలని ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ శుక్రవారం సూచించింది. ఈ నెల 15 నుంచి మార్చి 30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసు కోవాలని తెలిపింది.

PVR INOX: CYBERABAD INORBIT MALL - CYBERABAD | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | RK MALL - BANJARA HILLS | ATRIUM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | S2 CINEMAS - MALLAPUR | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | ASHOKA - KUKATPALLI

Cinépolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL

AMB: AMB CINEMAS GACHHIBOWLI

PRASADS: PRASADS MULTIPLEX NTR GARDENS

MIRAJ: SHALINI SIVANI - DSKN | BALANAGAR | CHNADRA NAGAR | MIYAPUR | MALKAJGIRI

ASIAN: CINE PLANET - KOMPALLY | CINE SQUARE - UPPAL | CINEPRIDE SHASHIKALA - MOOSAPET | M CUBE MALL - ATTAPUR | MUKTA CINEMAS A2 MJR CINEMAS - NARAPALLI

MOVIE TIME: GACHHIBOWLI | AMEERPET | AAA CINEMAS AMEERPET | TIVOLI SECUNDERABAD

MOVIE MAX: AMR MALL - MOULALI

PVR S2 CINEMAS {Warangal} | ASIAN SRIDEVI {Hanamkonda, Warangal} | ASIAN USHA PRASAD {Nizamabad} | PVR VENU MALL {Nizamabad} | MUKTA A2 CINEMAS SRINIVASA {Karimnagar} | PVR CINEMAS {Armoor}.

సంక్రాంతి శుభాకాంక్షలతో...
రేపే బ్రహ్మాండమైన విడుదల

SRINIVASAA SILVER SCREEN
PAVAN KUMAR PRESENTS
నా సామిరంగ
SRINIVASAA CHITTURI
VIJAY BINNI
MM KEERAVAANI
Junglee
దేవి
70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మెగా 70 ఎంఎం ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinépolis సుధ - శాలిబండ
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX పత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
మీరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - బిడిపిఎల్
మీరజ్ సినిమాస్ - చందాన